GSTIN-NO:36FKPSI308PIZX

epaper:tmedia.net.in

# టి-మీడియా

T MEDIA

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్ : గురువారం- జనవరి 22-2026 పేజీలు : 3



## వచ్చే ఏడాది పాదయాత్ర ప్రారంభం

**వైఎస్ జగన్ ప్రకటన.**

**టి మీడియా ,జనవరి 21, తాడేపల్లి**
:వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్ అంటే.. వెంటనే పాదయాత్ర గుర్తుకు వస్తుంది.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో తన తండ్రి, దివంగత నేత వైఎస్? రాజశేఖర్? రెడ్డి పాదయాత్ర చేసి అధికారంలోకి రాగా.. ఆ తర్వాత వైఎస్ జగన్ కూడా సుదీర్ఘ పాదయాత్ర చేసి.. అన్ని వర్గాలను కలుస్తూ.. సమావేశాలు, సభలు నిర్వహిస్తూ.. వారి సమస్యల పరిష్కారానికి హామీ ఇస్తూ వచ్చారు. ఆ తర్వాత ఏపీలో అధికారాన్ని చేపట్టారు..

మిగతా 3లో

## రాజధానిగా అమరావతికి

# చట్టబద్ధత

### - పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో బిల్లు



**టి మీడియా ,జనవరి 21, అమరావతి :** ఆంధ్రప్రదేశ్? రాజధానిగా అమరావతి చట్టబద్ధతకు రంగం సిద్ధమవుతోంది. కేబినెట్? ఆమోదం తర్వాత పార్లమెంటులో బిల్లు పెట్టేందుకు కేంద్రం సిద్ధమైనట్లు తెలిసింది. 10 ఏళ్లపాటు 2 రాష్ట్రాలకు రాజధానిగా ఉన్న హైదరాబాద్? గడువు 2024 జూన్? 2తో ముగిసింది. రాజధానిగా అమరావతిని ప్రకటించాలని కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వం నివేదించింది. రాజధాని ఎంపిక ప్రక్రియ, నిర్మాణాలపై కేంద్రానికి నోట్? అందజేసింది. ఏ తేదీ నుంచి రాజధానిగా ప్రకటించాలో కేంద్ర హోంశాఖ చెప్పాలంది.2024 జూన్? 2 నుంచే రాజధానిగా ప్రకటించాలని రాష్ట్ర ప్రభుత్వం విజ్ఞప్తి చేసింది. సంబంధిత కేంద్ర శాఖల నుంచి హోంశాఖ అభిప్రాయాలు కోరడంతో పలు మంత్రిత్వ శాఖలు ఇప్పటికే తమ అభిప్రాయాలు వ్యక్తపరిచాయి. పట్టణాభివృద్ధి, న్యాయ శాఖలు ఇంకా అభిప్రాయాలు చెప్పాల్సి ఉంది. ఈ బడ్జెట్? సమావేశాల్లోనే రాజధాని ప్రకటించేందుకు చర్యలు తీసుకున్నట్లు తెలుస్తోంది. పార్లమెంటులో బిల్లు ప్రవేశపెట్టే ముందు కేబినెట్?లో చర్చించి ఆమోదించనున్నట్లు తెలిసింది. ఈ మేరకు కేబినెట్? నోట్? తయారీలో హోంశాఖ నిమగ్నమైనట్లు అధికారులు వెల్లడించారు.

**స్వచ్ఛందంగా 34 వేల ఎకరాలు**

రాజధాని అమరావతి నిర్మాణానికి 29 గ్రామాల రైతులు ముందుకొచ్చి 34వేల ఎకరాలు స్వచ్ఛందంగా ఇచ్చారు. సింగపూర్? ప్రభుత్వ సహకారంతో మాస్టర్?ప్లాన్? రూపొందించారు. తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ హయాంలోనే అక్కడ అసెంబ్లీ, సచివాలయ భవనాలు నిర్మించి పాలన ప్రారంభించారు. పెద్దఎత్తున రహదారులు, భవనాల నిర్మాణం మొదలైంది. 2019లో వైఎస్సార్సీపీ అధికారంలోకి రావడంతో అమరావతి పనులు నిలిచిపోయాయి.నాటి సీఎం జగన్? మూడు రాజధానుల ప్రతిపాదన తెచ్చారు. 2024లో కూటమి అధికారంలోకి రావడంతో అమరావతికి మళ్లీ వెలుగులొచ్చాయి. రాజధాని నిర్మాణం కోసం రూ.58వేల కోట్లతో పనులు ప్రారంభించారు. అమరావతికి భవిష్యత్తులో ఇబ్బందులు ఎదురుకాకుండా విభజన చట్టంలో సవరణ చేసేలా చూస్తామని హామీ ఇచ్చారు. ఏపీ రాజధానిగా అమరావతిని నోటిఫై చేస్తూ పార్లమెంటు ద్వారా విభజన చట్టంలో సవరణ చేయాలని కేంద్రాన్ని కోరారు.

**అసలు రాష్ట్ర విభజన చట్టంలో ఏముందంటే**

పార్ట్?-2 కింద 5(1) : నిర్ణయించిన తేదీ నుంచి పదేళ్లకు మించకుండా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు ఉమ్మడి రాజధానిగా హైదరాబాద్? ఉంటుంది.పార్ట్?-2 కింద 5(2) : సబ్? సెక్షన్? 5(1)లో పేర్కొన్న గడువు ముగిసిన తర్వాత తెలంగాణ రాజధానిగా హైదరాబాద్? కొనసాగుతుంది. ఆంధ్రప్రదేశ్?కు నూతన రాజధాని ఏర్పాటవుతుంది.

మిగతా 3లో

# ఆగిన 'తుంగభద్ర'

### -3.5 లక్షల ఎకరాలపై ప్రభావం
### - ఆందోళనలో ఆయకట్టు రైతులు



**టి మీడియా ,జనవరి 21,కర్నూలు ప్రతినిధి :** గేట్ల మరమ్మతు కోసం తుంగభద్ర ప్రాజెక్టు నుంచి నీటి విడుదలను నిలుపుదల చేశారు. దీంతో, రబీలో తుంగభద్ర ఆయకట్టుకు సాగునీరు ప్రశ్నార్థకంగా మారింది. దీంతో, రైతులు ఆందోళన చెందుతున్నారు. అధిక వర్షాలు కురిసినా ఉపయోగం లేకుండాపోయిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గేట్ల మరమ్మతుల నేపథ్యంలో ఈ నెల పది వరకే ఆయకట్టుకు నీళ్లిస్తామని, తర్వాత రబీ పంటలకు నీళ్లివ్వలేమని తుంగభద్ర అధికారులు తొలుత ప్రకటించారు. స్థానిక ప్రజాప్రతినిధుల అభ్యర్థన మేరకు నీటి విడుదలను వారం రోజుల వరకూ పొడిగించారు. అనంతరం ఈ నెల 15 రాత్రి నుంచి తుంగభద్ర ఆయకట్టుకు నీటిని నిలిపేశారు. తుంగభద్ర ఆధారపడి రాయలసీమ జిల్లాలో ఎల్?ఎల్?సి, హెచ్?ఎల్?సి, ఆలూరు బ్రాంచ్? కెనాల్?, కెసి కెనాల్? పరిధిలో 6.56 లక్షల ఎకరాల ఆయకట్టు ఉంది. రబీ సీజన్లో ఇందులో 3.5 లక్షల ఎకరాల్లో పంటలు సాగు కావాలి. గతేడాది ఆగస్టులో తుంగభద్ర డ్యాం 19వ గేటు కొట్టుకుపోవడంతో తుంగభద్ర దిగువ కాలువ కింద రబీలో ఆయకట్టు సాగు కాలేదు. ఈ ఏడాది గేట్ల మరమ్మతుల వల్ల అర్ధాంతరంగా నీటి విడుదల నిలిపివేయడంతో ఇప్పటికే సాగులో చేస్తున్న తమ పరిస్థితి ఏమిటని ఆయకట్టు రైతులు ఆందోళన చెందుతున్నారు.

**వారం రోజుల్లో గేట్ల బిగింపు పనులు**



గతేడాది కొట్టుకుపోయిన గేటు స్థానంలో కొత్త గేటు ఏర్పాటుకు నిపుణుల కమిటీ సలహా మేరకు రూ.1.98 కోట్లతో టెండర్? పిలిచారు. టెండర్?ను దక్కించుకున్న గుజరాత్? కంపెనీ ఏప్రిల్? చివరి వారంలో డిజైన్స్? తయారు చేసింది. టిబి బోర్డు ద్వారా ఎపి సెంట్రల్? డిజైన్? కమిటీకి పంపించినా దీని ఆమోదం నెల రోజులు ఆలస్యం కావడంతోనే సకాలంలో గేటు తయారు చేసి బిగించలేకపోయారు. దీంతో, డ్యాం సామర్థ్యాన్ని 105 టిఎంసిల నుంచి 80 టిఎంసిలకు తగ్గించారు. గేటు తయారు చేసి బిగించేందుకు రెండు నెలల గడువు ఇచ్చారు. గేటును సిద్ధం చేసుకొని డ్యాం దగ్గరకు తీసుకొచ్చారు. గత జూన్?లో డ్యాం ఎగువన భారీ వర్షాలు కురవడంతో గేటు బిగించేందుకు సాధ్యం కాకపోవడంతో వాయిదా వేశారు. ఈ గేటుతో పాటు మిగిలిన 32 గేట్లను కూడా మార్చాలని నిర్ణయించారు. తయారీ టెండర్? దక్కించుకున్న గుజరాత్? కంపెనీ గేట్లను తయారు చేసింది. ఈ నెల 12న ఒక గేటును బిగించేందుకు నిర్వహించిన ట్రయల్? రన్? విజయవంతం కావడంతో మిగిలిన 32 గేట్ల మెటీరియల్?ను డ్యాం వద్దకు చేరుస్తున్నారు. వారం రోజుల్లో గేట్ల బిగింపు పనులను ప్రారంభించనున్నారు.
రబీలో ఎల్?ఎల్?సి,

మిగతా 3లో

# రూ.12,500 కోట్ల పెట్టుబడి

### - దావోస్‌లో కుదిరిన ఒప్పందం

**టి మీడియా ,జనవరి 21, హైదరాబాద్? :** ముఖ్యమంత్రి దావోస్ పర్యటనలో రాష్ట్రానికి పెట్టుబడుల పరంపర కొనసాగుతూనే ఉంది. నిన్న గూగుల్, యూనిలివర్ వంటి అంతర్జాతీయ కంపెనీలు ముందుకు వస్తే ఇవాళ మరికొన్ని క్యూ కట్టాయి. డీఐ పైపుల సంస్థ రష్మి గ్రూప్ రూ.12,500 పెట్టుబడులు పెట్టడానికి తెలంగాణ ప్రభుత్వంతో ఎంవోయూ కుదుర్చుకుంది. స్టీల్ యూనిట్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపింది. క్లీన్ ఎనర్జీ రంగంలో స్లోవాకియాకు చెందిన ఐక్యూ క్యాపిటల్, భారత్?కు చెందిన గ్రీన్ హౌస్ ఎన్విరో సంయుక్త భాగస్వామ్యంలో ఏర్పాటైన న్యూక్లర్ ప్రొడక్ట్స్ సంస్థ రూ. 6 వేల కోట్ల పెట్టుబడితో స్మాల్ మాడ్యులర్ రియాక్టర్ (ఎస్?ఎంఆర్) ఆధారిత విద్యుత్ ప్రాజెక్ట్ అభివృద్ధికి ముందుకొచ్చింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వంతో న్యూక్లర్ ప్రొడక్ట్స్ సంస్థ ఎక్స్?ప్రెషన్ ఆఫ్ ఇంట్రెస్ట్ (ఈవోఐ) సమర్పించింది.దావోస్?లో సీఎం రేవంత్?రెడ్డి బృందంతో న్యూక్లర్ సంస్థ ప్రతినిధులు సమావేశమయ్యారు. క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టులను రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహించేందుకు సిద్ధంగా ఉందని సీఎం రేవంత్?రెడ్డి అన్నారు. 2047 నాటికి నెట్--జీరో అభివృద్ధి లక్ష్యాన్ని సాధించడంలో సుస్థిర అభివృద్ధే తెలంగాణకు ముఖ్యమని ముఖ్యమంత్రి రేవంత్? రెడ్డి స్పష్టం చేశారు. సుమారు



300 మెగావాట్ల సామర్థ్యంతో విద్యుత్ ప్రాజెక్టును ఏర్పాటు చేసే అవకాశాలను న్యూక్లర్ సంస్థ పరిశీలిస్తోంది. సమావేశంలో ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఐక్యూ క్యాపిటల్ గ్రూప్ ఛైర్మన్ డా. జాన్ బాబిక్, గ్రూప్ సీఈఓ, డైరెక్టర్ అనిల్ కుమార్ బావిసెట్టి, గ్రీన్ హౌస్ ఎన్విరో సీఈఓ , డైరెక్టర్ మొలుగు శ్రీపాల్ రెడ్డి, స్లోవాక్ రిపబ్లిక్ కాన్సుల్ మాటుస్ జెమెస్ పాల్గొన్నారు.

**సర్గడ్ సంస్థ ఎంవోయూ**

విమానయాన రంగంలో పేరొందిన అమెరికాకు చెందిన సర్గడ్ సంస్థ రూ.వెయ్యి కోట్లతో తెలంగాణలో మెయింటెనెన్స్ అండ్ రిపేర్ యూనిట్(ఎమ్?ఆర్?వో) నెలకొల్పనుంది. రాబోయే 3 నుంచి 5 ఏళ్లలో దశలవారీగా వెయ్యి కోట్ల వరకు పెట్టుబడులు పెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వంతో సర్గడ్ సంస్థ ఎంవోయూ కుదుర్చుకుంది. దావోస్?లో సీఎం రేవంత్?రెడ్డితో సర్గాడ్ సంస్థ వ్యవస్థాపకుడు, సీఈఓ శ్రీనివాస్ తోట భేటీ అయ్యారు. ఏరోస్పేస్, రక్షణ, ఆటోమొబైల్, అడ్వాన్స్ మాన్యుఫ్యాక్చరింగ్ రంగాల్లో అనుభవం ఉన్న సర్గాడ్ సంస్థ రాష్ట్రంలో విమానాల నిర్వహణ, మరమ్మత్తులు, పునరుద్ధరణ కేంద్రం ఏర్పాటు చేయాలన్న ఆసక్తిని సంస్థ ప్రతినిధులు వ్యక్తం చేశారు.

**అత్యధిక ప్రోత్సాహకాలు**

వరంగల్, ఆదిలాబాద్?లలో రెండు కొత్త విమానాశ్రయాలు ఏర్పాటు చేస్తున్నామని , ఈ ప్రాంతాల్లో ఏదైనా ఒక చోట ఎంఆర్వో కేంద్రం ఏర్పాటు చేసే అవకాశాలను పరిశీలించాలని సంస్థ ప్రతినిధులకు ముఖ్యమంత్రి సూచించారు. వరంగల్, ఆదిలాబాద్ ప్రాంతాల్లో

మిగతా 3లో



## ఉగ్రవాద పోరాటంలో సహకారం అవసరం

### -విదేశాంగ మంత్రి జైశంకర్

**టి మీడియా ,జనవరి 21, ఢిల్లీ బ్యూరో :** భారత్, స్పెయిన్ రెండూ ఉగ్రవాద బాధిత దేశాలనేనని కేంద్ర విదేశాంగ మంత్రి జైశంకర్ తెలిపారు. టెర్రరిజాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రపంచం సహించకూడదని అన్నారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా జరిగే పోరాటంలో ప్రపంచ దేశాల సహకారం అవసరమని అభిప్రాయపడ్డారు. దిల్లీలో స్పెయిన్ విదేశాంగ మంత్రి జోస్ మాన్యుయెల్ అల్బారెస్?తో జైశంకర్ భేటీ అయ్యారు. ఈ క్రమంలో ఇరుదేశాలు ఎదుర్కొంటున్న ఉమ్మడి సవాళ్ల గురించి కీలక వ్యాఖ్యలు చేశారు."ప్రపంచంలో పరిణామాలు క్రమంగా మారుతున్నాయి. ఉమ్మడి సవాళ్లపై దేశాలు పరస్పరం సహకరించడం గతంలో కంటే ఇప్పుడు చాలా అవసరం. ఉగ్రవాదాన్ని ఎదుర్కోవడంలో ఈ సహకారం మరింత అవసరం. భారత్, స్పెయిన్ రెండూ ఉగ్రవాద బాధిత దేశాలు. ఉగ్రవాదాన్ని ప్రపంచ దేశాలు సహించకూడదు. టెర్రరిజం పట్ల జీరో టాలరెన్స్ ప్రదర్శించాలి." అని కేంద్ర విదేశాంగ మంత్రి జైశంకర్ అభిప్రాయపడ్డారు.అలాగే స్పెయిన్??లోని కార్డోబాలో జనవరి 18న జరిగిన రైలు ప్రమాదంపైనా జైశంకర్ స్పందించారు. ఆ రైలు యాక్సిడెంట్?లో మరణించిన 40 మంది మృతుల కుటుంబాలకు ప్రగాఢ సంతాపం తెలియజేశారు. క్షతగాత్రులు త్వరగా కోలువాలని ఆకాక్షించారు. కాగా, పట్టాలు తప్పిన హైస్పీడ్? రైలును మరో హైస్పీడ్? రైలు ఢీకొనడంతో స్పెయిల్?లో దుర్ఘటన జరిగింది. ఈ యాక్సిడెంట్?లో 40 మంది చనిపోగా, మరో 150 మందికిపైగా గాయపడ్డారు.భారత్, స్పెయిన్ స్నేహపూర్వక సంబంధాలను కలిగి ఉన్నాయి. ఇరుదేశాలు మధ్య దౌత్య సంబంధాలు ఈ ఏడాది 70వ వార్షికోత్సవాన్ని జరుపుకుంటున్నాయి. వచ్చే నెలలో భారత్ ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్?ను నిర్వహిస్తోంది. ఏఐ పట్ల మా విధానం అందరినీ కలుపుకొని వెళ్లడమే. వడోదరలోని ఎయిర్?బస్-టాటా జ-295 ఫైనల్ అసెంబ్లీ లైన్?ను 2024 అక్టోబరులో సంయుక్తంగా ప్రారంభించాం. ఈ ఏడాది సెప్టెంబర్? నాటికి ఫ్యాక్టరీ నుంచి మొదటి మేడ్ ఇన్ ఇండియా జ-295 విమానం బయటకు వస్తుందని మేము ఆశిస్తున్నాం.అలాగే ఇరుదేశాల మధ్య ఉన్న సాంస్కృతిక సంబంధాలను జైశంకర్ హైలెట్ చేశారు. యోగా, ఆయుర్వేదం, భారతీయ సంస్కృతి స్పెయిన్?లో ప్రాచుర్యం పొందాయని అన్నారు. స్పానిష్ భాష, సంస్కృతిపై భారత్?లో ఆసక్తి పెరుగుతోందని పేర్కొన్నారు. "యూరోపిన్ యూనియన్?లో భాగమైన స్పెయిన్ భారతదేశ అగ్ర వాణిజ్య భాగస్వాములలో ఒకటి. ఇరుదేశాల ద్వైపాక్షిక వాణిజ్యం 8 బిలియన్ డాలర్లు దాటింది. ఆర్థిక భాగస్వామ్యం ఇరు దేశాల బంధాలకు ఒక కీలకమైన స్తంభంలాంటిది. స్పానిష్ కంపెనీలు భారత్?లో ముఖ్యంగా మౌలిక సదుపాయాలు, పునరుత్పాదక ఇంధనం, ఇంజినీరింగ్, స్మార్ట్ సిటీలలో పెట్టుబడులు పెడుతున్నాయి. భారతీయ కంపెనీలు స్పెయిన్?లో ఐటీ, ఫార్మాస్యూటికల్స్, ఆటోమోటివ్ భాగాలలో ఇన్వెస్ట్ చేస్తున్నాయి. ఈ వ్యాపార సహకారాన్ని మరింతగా పెంచుకోవడానికి భారత్ కృషి చేస్తోంది. " అని జైశంకర్ వెల్లడించారు.స్పెయిన్ అధ్యక్షుడు పెడ్రో సాంచెజ్ పెరెజ్ త్వరలో భారత పర్యటనకు రానున్నారని ఆ దేశ విదేశాంగ మంత్రి జోస్ మాన్యుయెల్ అల్బరేస్ తెలిపారు. భారత ప్రధాని నరేంద్ర మోదీ కూడా త్వరలో స్పెయిన్? పర్యటనకు వస్తారని అశిస్తున్నామని పేర్కొన్నారు. దిల్లీలో జైశంకర్?తో భేటీలో అల్బరేస్ ఈ వ్యాఖ్యలు చేశారు. "కార్డోబాలో ఇటీవల జరిగిన రైలు ప్రమాద బాధితులకు సంతాపం తెలిపినందుకు జైశంకర్?కు ధన్యవాదాలు. ఈ అత్యంత బాధాకరమైన తరుణంలో స్పానిష్ ప్రజలకు మీరు పంపిన సంఘీభావ సందేశం పంపినందుకు థ్యాంక్స్. సంస్కృతి,

మిగతా 4లో



## గణతంత్ర వేడుకల వేళ దిల్లీలో ఆంక్షలు

### - పార్కింగ్ కోసం క్యూఆర్ కోడ్ టెక్నాలజీ

**టి మీడియా ,జనవరి 21, ఢిల్లీ బ్యూరో :** రిపబ్లిక్ డే వేడుకల వేళ దిల్లీ పోలీసులు వేళ దేశ రాజధానిలో ఆంక్షలు విధించారు. ముఖ్యంగా ట్రాఫిక్ నియంత్రణ కోసం పోలీసులు ప్రత్యేక ప్రణాళికను రూపొందించారు. ఇదే సమయంలో వేడుకలు సజావుగా సాగేందుకు భారీ ఎత్తున ఏర్పాటు చేస్తున్నారు. జనవరి 23న ఫుల్ డ్రెస్ రిహార్సల్ జరగనుంది. ఆ తర్వాత జనవరి 26న పరేడ్ ఉంటుంది. ఈ నేపథ్యంలో రాజధానిలో శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా ఉండేందుకు బుధవారం అర్ధరాత్రి నుంచి ఆంక్షలను అమలు చేయనున్నారు. పరేడ్?కు వచ్చే సామాన్య ప్రజలకు, ఆహ్వానితులకు ఎలాంటి

మిగతా 3లో

## బీజేపీ ఎన్నికల ఖర్చు రూ.3,335 కోట్లు!

### -2024-25లో వెచ్చించిన మొత్తమిది
### -పార్టీ వార్షిక ఆడిట్? నివేదికలో వెల్లడి

**టి మీడియా ,జనవరి 21, న్యూఢిల్లీ:** లోక్?సభ ఎన్నికలు, ఇతర రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు జరిగిన 2024-25 సంవత్సరంలో ఎన్నికల ప్రచారం కోసం బీజేపీ రూ.3,335.36 కోట్లు ఖర్చు చేసినట్లు ఆ పార్టీ వార్షిక ఆడిట్? నివేదిక వెల్లడించింది. ఈ నివేదికను బీజేపీ ఎన్నికల కమిషన్?కు సమర్పించింది. 2019-20 సంవత్సరంలో 17వ లోక్సభ, ఏడు అసెంబ్లీలకు జరిగిన ఎన్నికల కోసం రూ.1,352.92 కోట్లు ఖర్చు చేసిన బీజేపీ అంతకు రెండున్నర రెట్లు అధికంగా 2024-25 (18వ లోక్సభ) ఎన్నికల కోసం ఖర్చు చేసింది. 2024 లోక్?సభ ఎన్నికలను ఆ ఏడాది మార్చి 16న ఎన్నికల కమిషన్? ప్రకటించగా అంతకు ముందు ఆర్థిక సంవత్సరం నుంచే ప్రచార కార్యకలాపాలు మొదలయ్యాయి. 2024 ఏప్రిల్ 19 నుంచి జూన్ 1 వరకు 44 రోజుల పాటు పోలింగ్ ప్రక్రియ కొనసాగింది. ఎన్నికలకు ముందు ఆర్థిక సంవత్సరం 2023-24లో ఎన్నికలు, సొంత ప్రచారం కోసం బీజేపీ 1,754.06 కోట్లు ఖర్చు చేసింది.

**గత ఎన్నికల కంటే రెట్టింపు**

18వ లోక్సభ ఎన్నికలు, 8 రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు జరగడానికి ముందు సంవత్సరం, ఎన్నికలు జరిగిన సంవత్సరంలో ఎన్నికలు, సాధారణ ప్రచారం కోసం బీజేపీ ఖర్చు చేసిన మొత్తం వ్యయం రూ. 5,089.42 కోట్లు. 17వ లోక్సభ ఎన్నికలు, 7 అసెంబ్లీ ఎన్నికలు జరగడానికి ముందు రెండు సంవత్సరాల్లో ఖర్చు చేసిన రూ. 2,145.31 కోట్లతో పోలిస్తే ఇది రెట్టింపు కన్నా అధికం. 2025 డిసెంబర్? 27న ఎన్నికల కమిషన్‌కు బీజేపీ తన వార్షిక ఆడిట్ నివేదికను సమర్పించగా దాన్ని ఈసీ ఈ వారం ప్రచురించింది. 2024-25లో బీజేపీ చేసిన మొత్తం ఖర్చు రూ. 3,774.58 కోట్లలో ఎన్నికల కోసం ఖర్చు చేసింది 88 శాతమని తేలింది. ఎన్నికలు, సాధారణ ప్రచారం కోసం జరిగిన మొత్తం వ్యయంలో 68 శాతం అంటే రూ. 2,257.05 కోట్లు ప్రకటనలు, ప్రచారం కోసం బీజేపీ ఖర్చు చేసింది.




ఎలక్ట్రానిక్ మీడియా కోసం అత్యధికంగా రూ.1,124.96 కోట్లు ఖర్చు చేయగా ఆ తర్వాత వరుసగా ప్రకటనల కోసం రూ.897.42 కోట్లు ఖర్చు చేసింది. అంతేగాక ఎన్నికల ప్రచారం నిమిత్తం విమానాలు, హెలికాప్టర్లలో తిరిగినందుకు రూ. 583.08 కోట్లు ఖర్చయినట్లు బీజేపీ తన ఆడిట్? నివేదికలో పేర్కొన్నది. ఎన్నికల కోసం పార్టీ అభ్యర్థులకు రూ. 312.90 కోట్ల ఆర్థిక సహాయాన్ని అందచేసినట్లు కూడా బీజేపీ తన ఆడిట్? రిపోర్టులో వెల్లడించింది. మిగిలిన పార్టీల విషయానికి వస్తే 2024-25 సంవత్సరంలో ఎన్నికల కోసం కాంగ్రెస్? పార్టీ రూ.896.22 కోట్లు ఖర్చు చేసింది. 2023-24లో రూ. 619.67 కోట్లు ఖర్చు చేసినట్లు ఈసీకి సమర్పించిన కాంగ్రెస్ ఆడిట్ నివేదిక పేర్కొన్నది.

**పెరిగిన పార్టీ ఆదాయం**

బీజేపీ వార్షికాదాయం గత రెండేండ్లలో చాలా వేగంగా పెరిగింది. 2023-24లో రూ. 4.340.47 కోట్లు ఉన్న బీజేపీ మొత్తం ఆదాయం 2024-25లో రూ. 6,769.17 కోట్లకి పెరిగింది. స్వచ్ఛంద విరాళాల ద్వారా రూ. 6,124.85 కోట్లు లభించగా మిగిలిన ఆదాయం సభ్యత్వ రుసుములు, బ్యాంక్? వడ్డీ, ఇతర వనరుల ద్వారా సమకూరినట్లు వెల్లడించింది. ఎన్నికల బాండ్ల పథకాన్ని సుప్రీంకోర్టు రద్దు చేసిన తర్వాత వచ్చిన మొదటి ఆర్థిక సంవత్సరం 2024-25 కావడం గమనార్హం. సుప్రీంకోర్టు తీర్పు అమల్లోకి వచ్చిన తర్వాత కూడా బీజేపీ వార్షికాదాయం నిరుటి సంవత్సరంతో పోలిస్తే 54 శాతం పెరుగడం విశేషం.

# రాహుల్ గాంధీకి అరుదైన కానుక..

## -మనవడి చెంతకు చేరిన తాత పర్సు



**టి మీడియా ,జనవరి 21,రాయ్ బరేలి :** కాంగ్రెస్ ఎంపీ, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీకి ఓ అరుదైన కానుక లభించింది. ఎప్పుడో తన తాత ఫిరోజ్?గాంధీ చేజార్చుకున్న పర్సు.. మళ్లీ ఇన్నేళ్లకు తన చెంతకు చేరింది. ఓ అభిమాని తన తాత పర్సును రాయ్ బరేలీ పర్యటనలో ఉన్న రాహుల్ గాంధీకి అందించారు. ఆ పర్సును చూడగానే రాహుల్ భావోద్వేగానికి గురయ్యారు. వెంటనే వేదికపైన ఉన్న తాను ఆ పర్సును పరిశీలించి దాన్ని ఫొటో తీసుకుని తన తల్లి సోనియాగాంధీకి వాట్సాప్‌లో షేర్ చేశారు. ఈ ఘటనకు సంబంధించి అంకిత్? మయాంక్ షేర్? చేసిన వీడియో నెట్టింట వైరల్‌గా మారింది.రాహుల్? గాంధీ తాత ఫిరోజ్ గాంధీ దశాబ్దాల క్రితం రాయ్ బరేలీ పర్యటనలో పర్సును పోగొట్టుకున్నారు. దాన్ని ఓ కుటుంబం ఇన్నాళ్లూ ఆయన జ్ఞాపకార్థం భద్రంగా దాచింది. తాజాగా రారుబరేలీ పర్యటనలో ఉన్న ఆయన మనవడు, ఎంపీ రాహుల్? గాంధీని కలిసి ఆ పర్సును అందజేయడం విశేషంగా నిలిచింది. స్థానిక కుటుంబం దశాబ్దాలుగా భద్రపరిచిన ఈ పర్సును రారు బరేలి ప్రీమియర్? లీగ్? క్రికెట్? టోర్నమెంట్? నిర్వాహక కమిటీ సభ్యుడు, కాంగ్రెస్ నాయకుడు వికాస్ సింగ్ తన నియోజకవర్గంలో పర్యటన రెండో రోజున గాంధీకి అందజేశారు.

ఈ సందర్భంగా వికాస్ సింగ్ రాహుల్?తో ఏమన్నారంటే.. "చాలా ఏళ్ల క్రితం, రారుబరేలిలో జరిగిన ఒక కార్యక్రమంలో, నా మామకి ఈ డ్రైవింగ్ లైసెన్స్ ఉన్న ఈ పర్సు దొరికింది. అప్పటినుంచీ ఆయన దానిని భద్రంగా దాచారు. ఆయన మరణించిన తర్వాత దాన్ని మా అత్త దానిని భద్రపరిచారు. మీరు (రాహుల్) రారుబరేలిని సందర్శిస్తున్నారని తెలిసి దానిని మీకు అందజేయడం మా బాధ్యతగా భావించాము. ఇప్పటివరకు దీన్ని మా కుటుంబం ఒక 'అమానత్?' (విలువైన ట్రస్ట్) భావించాము. దీన్ని తిరిగి ఇవ్వాలని మేము భావించాము' అని వికాస్? సింగ్? అన్నారు.కాగా భారత మాజీ ప్రధానమంత్రి ఇందిరా గాంధీ, ఫిరోజ్? గాంధీ 1942 మార్చి 26న ప్రేమ వివాహం చేసుకున్నారు. ఫిరోజ్? గాంధీ 1952లో జరిగిన తొలి సార్వత్రిక ఎన్నికల్లో రారు బరేలి సీటును గెలుచుకున్నారు.

# విద్యుత్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసిన సర్పంచ్ కిషోర్ నాయక్



**టీ మీడియా, జనవరి 21 , భూర్గంపహాడ్** :మండలం సారపాక మేజర్ గ్రామపంచాయతీ పరిధిలో ఉన్నటువంటి ప్రతి సమస్యను పరిష్కరించే దిశగా అడుగులు వేస్తున్న సర్పంచ్ కిషోర్ నాయక్ ఉదయం 6 గంటల నుండి 9 గంటల వరకు వార్డు మెంబర్లు చెప్పినటువంటి సమస్యలను తెలుసుకునేందుకు స్వయంగా పర్యటిస్తున్నారు.ఈరోజు 17వ వార్డులో ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు సర్పంచ్ కిషోర్ శివరాం నాయక్ మరియు ఉపసర్పంచ్ కన్నిదారి రమేష్, 17వ వార్డులో పర్యటించారు 17వ వార్డు మసీద్ రోడ్డు పుట్టపర్తి సాయిబాబా ఆలయం ఎదురుగా ఉన్న డ్రైనేజీ ప్రమాదకరంగా ఉండడంతో తక్షణమే మరమ్మతులు చేపట్టాలని తెలియజేశారు, అదేవిధంగా అదే ప్రాంతంలో ఉన్నటువంటి ఒక వీధికి వెంటనే సిమెంట్ రోడ్డు వేయాలని ఆదేశించారు. ఉదయం తెల్లవారిన వెంటనే వీధి దీపాలు ఎక్కడ వెలుగుతూ కనిపించకూడదని పంచాయతీ సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు.వీధుల్లో ఉన్న కరెంటు స్తంభాలకు విపరీతంగా కేబుల్ కలెక్షన్లు పెట్టి ఉన్న దృశ్యాలను చూసి విద్యుత్ అధికారులు పై అసంతృప్తి కనపరిచారు. తక్షణమే మేజర్ గ్రామపంచాయతీ సారపాకలో ఉన్న విద్యుత్ స్తంభాలకు ఉన్నటువంటి కేబుల్ కలెక్షన్ వైర్లు తొలగించేలా చర్యలు చేపడతామని తెలిపారు. అదేవిధంగా విద్యుత్ స్తంభాలకు వేలాడుతున్న గాలిపటాలు కూడా తీయలేని పరిస్థితిలో విద్యుత్ అధికారుల వైఖరి కనపడుతుందని తీవ్రంగా మండిపడ్డారు,ఒక్క విద్యుత్ స్తంభానికి 30 కలెక్షన్లు పెట్టి ఉండడం సరైన పద్ధతి కాదని దానివలన షార్ట్ సర్క్యూట్ జరిగే అవకాశం ఉందని, నిరుపేదలుగా ఉన్న ఇళ్లల్లో ఉన్న ఎలక్ట్రికల్ వస్తువులు షార్ట్ సర్క్యూట్ కి గురి అయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని, తక్షణమే విద్యుత్ అధికారులు చర్యలు తీసుకోవాలని తెలియజేశారు.



# టీ మీడియా క్యాలెండర్ ఆవిష్కరించిన సిఐ

**టీ మీడియా ,జనవరి 21, ఆత్మకూరు** :వనపర్తి జిల్లా ఆత్మకూరు మండలం లో వనపర్తి జిల్లా ప్రతినిధి జిందే మురళీకృష్ణ, ఆత్మకూరు పట్టణ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులతో కలిసి టీ మీడియా క్యాలెండర్ 2026 ను సిఐ శివకుమార్, ఎస్ఐ జయన్న ఆవిష్కరించారు. సిఐ మాట్లాడుతూ మీడియా వారు ప్రభుత్వానికి ప్రజల మధ్య వారధిగా ఉండాలని, సమాజంలో జరుగుతున్న వార్తలను ఎప్పటికప్పుడు ప్రజలకు తెలియజేసే విధంగా ఉండాలని, నిష్పాక్షికంగా పారదర్శకమైన వార్తలను అందివ్వాలని, జర్నలిస్టులందరూ బాధ్యతగా ఉండాలని, ఆకాంక్షించారు. టీ మీడియా పత్రిక భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు చేరాలని ఆయన కోరుకుంటూ అభినందించారు.



# ల్యాగలమర్రి అడవుల్లో వన్యప్రాణుల గణన

**టీ మీడియా,జనవరి 21,ధర్మపురి:** ధర్మపురి అటవీ రేంజ్ పరిధిలోని ల్యాగలమర్రి సెక్షన్?లో వన్యప్రాణుల లెక్కింపుప్రక్రియనుప్రారంభించారు.కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు దేశవ్యాప్తంగా ప్రతి నాలుగు ఏళ్లకోసారినిర్వహించే 'ఆల్ ఇండియా టైగర్ ఎస్టిమేషన్-2026'లో భాగంగాఅటవీశాఖఅధికారులు ఈ బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ నెల 20న ప్రారంభమైన ఈ సర్వే 25వ తేదీ వరకు కొనసాగనుంది.ఈ సందర్భంగా డిప్యూటీ రేంజ్ అధికారిగీరయ్యమాట్లాడుతూ.. వన్యప్రాణుల గణనను అత్యంత పారదర్శకంగా, శాస్త్రీయపద్ధతిలోనిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతిరోజూ ఉదయం,సాయంత్రం వేళల్లో అటవీ ప్రాంతాలను జల్లెడ పడుతున్నారని పేర్కొన్నారు.2 కిలోమీటర్ల మేర లైన్ సర్వే చేస్తూ సమాచారాన్ని సేకరిస్తున్నారు.జంతువుల ఉనికిని గుర్తించేందుకు 5 కిలోమీటర్ల మేర ఈ సర్వే నిర్వహిస్తున్నామని జంతువుల పాదముద్రలు, విసర్జితాలు,శరీర వెంట్రుకలు, చెట్లపై గోర్ల గీతలు,నేలపై పొర్లాడిన గుర్తులను సేకరిస్తున్నామని.ఇలా సేకరించిన వివరాలు జియో-ట్యాగింగ్ చేస్తూ, తక్షణమే కేంద్ర ప్రభుత్వం సూచించిన 'ఎం స్ట్రైప్స్ ఎకలాజికల్' మొబైల్ యాప్?లో నమోదు చేస్తున్నారు.ఈ గణన కార్యక్రమంలో అటవీశాఖ సిబ్బందిరాజేందర్,సత్యం,అటవీ సిబ్బంది పాల్గొన్నారు.



# ముస్లిం సోదరుల కల నిజం చేసిన ఎమ్మెల్యే

**టీ మీడియా, జనవరి 21 ,పెబ్బేరు** : పెబ్బేరు మున్సిపాలిటీ పరిదిలోని ముస్లిం సోదరులు ఎంతో పవిత్రంగా పాటించే రంజాన్ బక్రీద్ పండుగ నమాజ్ లు చేసుకోవడానికి ఈద్గ లో సరైన సౌకర్యలు లేక ఎన్నో ఏళ్లుగా ఇబ్బంది పడుతున్న విషయాన్ని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి దృష్టికి కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు తీసుకువెళ్లగా సహృదయంతో స్పందించన ఎమ్మెల్యే వెంటనే తన సొంతంగా దాదాపుగా ఇరవై లక్షలు రూపాయల వ్యయంతో వచ్చే నెలలో రంజాన్ పవిత్ర మాసం ప్రారంభం కానున్న సందర్భంగాతాతయ్య దర్గా దగ్గర ఈద్గా ప్రాంగణంలో సి సి బెడ్ ను నిర్మించడం జరిగింది తమ చిరకాల కోరికను ఎమ్మెల్యే తాను సొంతగా సి సి బెడ్ ఏర్పాటు చేసినందుకు పెబ్బేరు పట్టణ మరియు మండల ముస్లిం సోదరులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందన కృతజ్ఞతలు తెలిపారు పిలిస్తే పలికే నాయకులు ఎమ్మెల్యే గారితో తాము ఎల్లప్పుడూ వెన్నంటి ఉంటామని తెలిపారు



# రెండో సీఎం కప్ క్రీడలు

**టీ మీడియా, జనవరి 21,తిరుమలాయపాలెం:**తిరుమలాయపాలెం మండల పరిధిలోని సుబ్లేడు గ్రామ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో బుధవారం రెండో సీఎం కప్ క్రీడా పోటీలను ఘనంగా ప్రారంభించారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభించిన సీఎం కప్ క్రీడల కార్యక్రమంలో భాగంగా ఈ పోటీలు నిర్వహిస్తున్నారు.రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు రామసహాయం నరేష్ రెడ్డి సూచనలతో గ్రామ సర్పంచ్ సంగబత్తుల స్వాతి సుమన్ రెడ్డి రిబ్బన్ కట్ చేసి క్రీడా పోటీలను ప్రారంభించారు.ఈ సందర్భంగా విద్యార్థులకు పోషకాహారం, సాయంత్రం స్నాక్స్ పంపిణీ కార్యక్రమాన్ని కూడా ప్రారంభించారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టిందని నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ భూక్యా కానీల్ కుమార్, వార్డు సభ్యులు గండమల్ల అభిలాష్ బాబు దోమల్ల శ్యామల, భూక్యా అచ్చమ్మ, గ్రామపంచాయతీ కార్యదర్శి రాజు కుమార్, గుంజ ఎల్లమంద బత్తుల వెంకటనారాయణ గండమల్ల సుందర్ రావు మెట్టు అంజనేయులు హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు పి. గోపాల్ రావు పాల్గొన్నారు

# ప్రభుత్వాసుపత్రుల్లో పని చేయని గీజర్లు

## - బకెట్ వేడినీళ్లు రూ.30



**టి మీడియా ,జనవరి 21, అమరావతి బ్యూరో :** ప్రసూతి ప్రభుత్వ ఆసుపత్రి రుయాలో చిన్న పిల్లల విభాగాలలో వేడి నీళ్ల సరఫరా లేకపోవడం వల్ల చిన్నారులు, బాలింతలు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చలి వణికిస్తుండటంతో వేడి నీళ్ల తప్పనిసరి. కొన్నిచోట్ల ఎలక్ట్రికల్ పరికరాలు ఉన్నా నిర్వహణ లోపం కారణంగా అవి పని చేయడం లేదు. దీంతో బయట దుకాణాల వద్ద వేడినీళ్లు కొనుగోలు చేయాల్సిన పరిస్థితి. పాల ధరకు సమానంగా వేడినీళ్లను విక్రయిస్తున్నారు.

**చలికి నరకయాతన**

రోజురోజుకు చలితీవ్రత పెరుగుతోంది. ఇలాంటి పరిస్థితుల్లో చన్నీళ్ల స్నానమంటే చాలా కష్టంతో కూడుకున్న పని. కానీ వేడినీళ్లు రాకపోవడం వల్ల రోగులు నరకయాతన అనుభవిస్తున్నారు. రుయా పడకల సామర్థ్యం 1100. ఇక్కడ కేవలం 80 పడకల సామర్థ్యం ఉన్నా ఏ క్లాస్? గదుల వార్డు, పోస్ట్? ఆపరేటివ్? వార్డుల్లోనూ మాత్రమే వేడి నీళ్లు వస్తున్నాయి. నవజాత శిశువులు, చిన్నారులు, వృద్ధులు ఉండే వార్డుల్లోనూ ఈ పరిస్థితి నెలకొంది. మేల్? సర్జరీ వార్డులోని 2 వాష్?రూమ్?లో గీజర్లు పని చేయడం లేదు. క్షయ రోగులకు వేడినీళ్లు తప్పనిసరి అయినా అందడం లేదు. ప్రభుత్వ ప్రసూతి ఆస్పత్రిలో లేబర్? రూమ్? మినహా మిగిలిన వార్డులు అన్నింటిలోనూ ఇదే పరిస్థితి ఉంది.

**దోచుకుంటున్న దుకాణదారులు**

కరోనా మహమ్మారి సమయంలో రోగుల కోసం సుమారు 500 గీజర్లు ఏర్పాటు చేశారు. ప్రస్తుతం నిర్వహణ లేకపోవడంతో కేవలం 100 గీజర్లు మాత్రమే అందుబాటులో ఉన్నాయి. ఇందులోనూ కొన్ని సరిగా పని చేయడం లేదు. మరికొన్ని పని చేస్తున్నా సకాలంలో ఆన్?చేసి నీటిని పట్టుకోమని రోగులకు చెప్పే దిక్కులేదు. దీంతో పని చేసేవి కూడా నిరుపయోగంగా మారాయి. దీంతో బయట దుకాణాల వద్ద చిన్న బకెట్?కు రూ.30ల చొప్పున చెల్లించి వేడినీటిని కొనుగోలు చేస్తున్నారు. ఇదే అదనుగా దుకాణదారులు కూడా అడ్డగోలుగా బాటిల్?కు రూ.10లు చొప్పున తీసుకుంటున్నారు.

**తప్పనిసరి అయిన**

ప్రసూతి ఆసుపత్రిలో వేడినీళ్లు తప్పనిసరి. ప్రసవం తరువాత వాటితోనే స్నానం చేయాలి. పిల్లలకు కాపాలన్నా అవే ఉండాలి. ఈ మేరకు గీజర్లు పెట్టాల్సి ఉన్నా చర్యలు లేవు. సాధారణంగా ప్రసవిస్తే 3 రోజులు, శస్త్ర చికిత్సలు చేయించుకున్న వారు వారం పాటు ఉండాలి. అంతవరకు కొందరు చన్నీళ్లకు దూరంగా ఉండాలని వైద్యులు చెబుతున్నారు. ఆసుపత్రిలో ఏమో సేవలు మాత్రం కొరవడుతున్నాయి.

**అల్పాహారం కొంటేనే జలం**

ఆసుపత్రిలో లోపాలను బయట దుకాణదారులు సొమ్ము చేసుకుంటున్నారు. బకెట్? వేడినీళ్లను రూ.30 నుంచి రూ.40 వరకు అమ్ముతున్నారు. అదే విధంగా బాటిళ్లను అయితే రూ.10 వరకు విక్రయిస్తున్నారు. కొందరు హోటళ్ల నిర్వాహకులు అల్పాహారం తమ వద్ద కొంటేనే నీళ్లు ఇస్తున్నారు. ఈ క్రమంలోనే బకెట్లు, సీసాలను సైతం కొనుగోలు చేయిస్తున్నారు.

**చర్యలు లేవు**

ఆసుపత్రిలో రోజూ 150-200 వరకు ఓపీ ఉంటోంది. 10 నుంచి 15 వరకు ప్రసవాలు జరుగుతున్నాయి. ప్రస్తుతం వార్డుల్లో బాలింతలు, గర్భిణులు 250 మంది వరకు ఉన్నారు. వీరిలో అందరికీ వేడి నీళ్లు అవసరం. కానీ కనీస సదుపాయం లేక బయటకే వెళ్తున్నారు. కొందరు త్వరితగతిన డిశ్చార్జి తీసుకుని, ఇళ్లకు వెళ్లిపోతున్నారు.

**బోర్డుకే పరిమితం**

10 ఏళ్ల కిందట వేడి నీటి సౌకర్యానికి సోలార్? కనెక్షన్లతో కూడిన గీజర్లు ఏర్పాటు చేశారు. నిర్వహణ లేక అవన్నీ మూలనపడ్డాయి. ప్రస్తుతం వీటికి సంబంధించిన బోర్డు ఉన్నా సేవలు మాత్రం అందడం లేదు.

## వచ్చే ఏడాది పాదయాత్ర ప్రారంభం (తరువాయి)

అయితే, కూటమి అధికారంలోకి రావడంతో.. ప్రతిపక్షానికే పరిమితమైన వైఎస్ జగన్.. మరోసారి.. పాదయాత్రకు సిద్ధమవుతున్నారు.. ఈ విషయాన్ని ఆయనే స్వయంగా ప్రకటించారు.. ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గ వైసీపీ కార్యకర్తలతో ప్రత్యేకంగా సమావేశమైన వైసీపీ అధినేత.. వచ్చే ఏడాది పాదయాత్ర ప్రారంభిస్తాను అని వెల్లడించారు.. ఇక, ప్రతీ వారం ఒక నియోజకవర్గం కార్యకర్తలతో సమావేశం ఉంటుందని తెలిపారు వైఎస్? జగన్?తాడేపల్లిలోని వైసీపీ కేంద్ర కార్యాలయంలో ఏలూరు నియోజకవర్గం కార్యకర్తలతో పార్టీ అధినేత వైఎస్ జగన్ ప్రత్యేకంగా సమావేశం నిర్వహించారు.. ఈ భేటీకి వైసీపీ ఏలూరు నియోజకవర్గ ఇంఛార్జ్? జయప్రకాష్, పార్లమెంటు నియోజకవర్గ ఇంఛార్జ్? కారుమూరి సునీల్, కార్యకర్తలు హాజరు అయ్యారు.. నియోజకవర్గ ప్రజా సమస్యలు, రాజకీయ పరిణామాలపై చర్చించారు.. ఈ సందర్భంగా పార్టీ నిర్మాణంపై దిశానిర్దేశం చేసిన వైఎస్? జగన్.. ఇదే సమయంలో.. వచ్చే ఏడాది పాదయాత్ర ప్రారంభిస్తానని ఏలూరు వైసీపీ కార్యకర్తల సమక్షంలో ప్రకటించారు.. అయితే, ఈ పాదయాత్రకు సంబంధించిన పూర్తి షెడ్యూల్, రూట్ మ్యాప్.. తేదీలు సహా పూర్తి వివరాలపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.

## రాజధానిగా అమరావతికి

**రాజధానిగా అమరావతిని ఎలా నోటిఫై చేస్తారు**

ఆంధ్రప్రదేశ్? నూతన రాజధానిగా అమరావతిని ప్రకటిస్తూ విభజన చట్టంలో సవరణ చేస్తారు.పార్ట్? 2-5(2) సబ్?సెక్షన్?లో ఆంధ్రప్రదేశ్?కు నూతన రాజధాని ఏర్పాటవుతుంది అనేచోట అమరావతి కేంద్రంగా ఆంధ్రప్రదేశ్?కి నూతన రాజధాని ఏర్పాటైందని పేర్కొంటారు.ఇప్పటికే రాజధాని అమరావతి పనులు అత్యంత వేగంగా జరుగుతున్న సంగతి తెలిసిందే. దేశ విదేశాల నుంచి పెట్టుబడిదారులు వచ్చి ఇక్కడ తమ సంస్థల నిర్వహణకు ఎంఓయూలు చేసుకున్న సంగతి తెలిసిందే. డేటా సెంటర్? సహా ఎన్నో కంపెనీలు రానున్నాయి. ఇదిలా ఉండగా మరోవైపు రాజధాని అమరావతి నగర విస్తరణలో భాగంగా రెండో విడత భూసమీకరణకు యంత్రాంగం పకడ్బందీ కార్యాచరణ ప్రణాళిక రూపొందిస్తోంది. తుళ్లూరు మండలంలో 3 గ్రామాలు, పల్నాడు జిల్లా అమరావతి మండలంలో 4 గ్రామాల పరిధిలో రైతుల నుంచి భూమి సమీకరిస్తున్నారు.

## ఆగని తుంగభద్ర

హెచ్?ఎల్?సి, కర్ణాటక సాగు నీటి కాలువకు రోజుకు 0.89 టిఎంసిల చొప్పున నెలకు సుమారు 27 టిఎంసిల ప్రకారం వచ్చే ఏడాది ఏప్రిల్? నెలాఖరు వరకు నీరు ఇవ్వాలంటే కనీసం 110 టిఎంసిల నీరు అవసరం. డ్యాంలో నీటి నిల్వ 28 టిఎంసిలకు చేరడంతో తుంగభద్ర ఆయకట్టుకు నీటిని నిలిపేశారు. దీంతో, 3.5 లక్షల ఎకరాల్లో ఆయకట్టు రైతుల రబీ ఆశలపై నీళ చల్లినట్లయింది. ఏపి ప్రభుత్వం చొరవ తీసుకుని రబీకి నీటిని విడుదల చేసేలా చర్యలు తీసుకోవాలని రైతులు వేడుకుంటున్నారు.

## రూ.12500 కోట్లు

పారిశ్రామిక అభివృద్ధికి అత్యధిక ప్రోత్సాహకాలు అందిస్తామని హామీ ఇచ్చారు.ప్రతి ఏడాది జులై నెలలో హైదరాబాద్?లో వరల్డ్ ఎకనామిక్ ఫోరం ఫాలో-అప్ సదస్సు నిర్వహించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిపాదించారు. దావోస్?లో జరిగిన జాయిన్ ది రైజ్ కార్యక్రమంలో సీఎం ప్రతిపాదనకు గ్లోబల్ బిజినెస్ లీడర్లు, పాలసీ నిర్ణేతలు మద్దతు తెలిపారు. ఈ రోజుల్లో పెట్టుబడుల ఒప్పందాలు, వ్యాపార వాణిజ్య నిర్ణయాలకు ఒక సంవత్సరం చాలా ఎక్కువ సమయమని ముఖ్యమంత్రి అన్నారు.

**ఆకర్షణగా చిరంజీవి**

స్విట్జర్లాండ్?లోని దావోస్?లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక సదస్సులో సీఎం రేవంత్?రెడ్డి తో కలిసి ప్రముఖ నటుడు మెగాస్టార్ చిరంజీవి పాల్గొన్నారు. చిరంజీవి ఆ దేశంలోని జ్యూరిక్?లో ఉన్నారని తెలుసుకున్న సీఎం సదస్సుకు రావాలని వెంటనే ఆహ్వానించారు. దీంతో ఆయన సదస్సుకు హాజరయ్యారు. వేదికపై ఆవిష్కరించిన తెలంగాణ రైజింగ్?-2047 విజన్? డాక్యుమెంట్?ను చిరంజీవి ఆసక్తిగా వీక్షించారు. అంతర్జాతీయ వేదికపై తెలంగాణ అభివృద్ధి దృక్పథాన్ని ఈ డాక్యుమెంట్? ప్రతిబింబించింది.అనంతరం చిరంజీవితో సీఎం రేవంత్? మాట్లాడుతూ తమ కుటుంబసభ్యులతో కలిసి మన శంకరవరప్రసాద్? గారు సినిమా వీక్షించానని, ఎంతో ఆస్వాదించానని చెప్పారు. ఈ సందర్భంగా చిరంజీవికి ఆ చిత్రం పట్ల సీఎం అభినందనలు తెలిపారు. చిరంజీవి తన కుటుంబంతో కలిసి విహారయాత్ర కోసం స్విట్జర్లాండ్? వెళ్లారు. ఈ సమయంలోనే దావోస్?లో వరల్డ్ ఎకనామిక్ ఫోరం సదస్సు జరుగుతుండటంతో సీఎం రేవంత్?రెడ్డి చిరంజీవిని అక్కడికి ఆహ్వానించారు.

## గణతంత్ర వేడుకల వేళ

ఇబ్బంది కలగకూడదని ట్రాఫిక్‌ను నియంత్రించేందుకు పోలీసులు ఈసారి సరికొత్త టెక్నాలజీని కూడా వినియోగిస్తున్నారు. ముఖ్యంగా పార్కింగ్ కోసం 'క్యూఆర్ కోడ్' విధానాన్ని అందుబాటులోకి తెచ్చారు.

ఈ మేరకు అదనపు పోలీస్ కమిషనర్ (ట్రాఫిక్) దినేష్ కుమార్ గుప్తా ఈటీవీ భారత్?కు వివరాలు వెల్లడించారు. "పరేడ్ జరిగే 'కర్తవ్య పథ్' చుట్టూ భారీ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నాం. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా అవసరమైన చర్యలు తీసుకున్నాం. రాజధాని నలుమూలలా పోలీసులను మోహరిస్తాం. ప్రతి కూడలిలోనూ ట్రాఫిక్ పోలీసులు అందుబాటులో ఉంటారు. పరేడ్ సజావుగా సాగేలా చూడటమే వీరి ప్రధాన లక్ష్యం" అని తెలిపారు.

**సరిహద్దుల్లో కఠిన తనిఖీలు**

దిల్లీ సరిహద్దుల్లో భద్రతను కట్టుదిట్టం చేశారు. బోర్డర్ పాయింట్ల వద్ద పోలీసు సిబ్బందిని మోహరించారు. జనవరి 23న రిహార్సల్ ఉన్నందున, జనవరి 22 రాత్రి నుంచే తనిఖీలు మొదలవుతాయి. అలాగే జనవరి 26 పరేడ్ కోసం జనవరి 25 రాత్రి నుంచే ఆంక్షలు అమల్లోకి వస్తాయి. ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేస్తారు. అనుమానాస్పద వాహనాలను లోపలికి అనుమతించరు. ట్రాఫిక్ మళ్లింపులు కూడా రాత్రి నుంచే మొదలవుతాయి. పరేడ్ జరిగే ప్రధాన మార్గాల్లో సాధారణ వాహనాలను పూర్తిగా నిషేధించారు. ఆ రూట్లలో కేవలం అనుమతి ఉన్న వాహనాలు మాత్రమే వెళ్లాలి. పాసులు లేని వాహనాలను అనుమతించరు. ప్రజలు దీనిని గమనించాలని పోలీసులు కోరారు. ప్రత్యామ్నాయ మార్గాల్లో వెళ్లాలని సూచించారు. రిహార్సల్స్ సమయంలో స్థానిక పోలీసులు, ఇతర భద్రతా సంస్థలతో ట్రాఫిక్ పోలీసులు సమన్వయం చేసుకుంటున్నారు.

**22 పార్కింగ్ జోన్లు, సిబ్బందికి ప్రత్యేక శిక్షణ**

పరేడ్ చూడటానికి వచ్చే వారి కోసం ప్రత్యేక పార్కింగ్ ఏర్పాట్లు చేశారు. కర్తవ్య పథ్ పరిసరాల్లోనే సుమారు 22 పార్కింగ్ జోన్లను గుర్తించారు. ఏ వాహనం ఎక్కడ పార్క్ చేయాలో స్పష్టమైన ప్రణాళిక ఉంది. దీనిపై ట్రాఫిక్ సిబ్బందికి పూర్తిగా అవగాహన కల్పించారు. వారికి ప్రత్యేకంగా బ్రీఫింగ్ కూడా ఇచ్చారు. నిర్ణీత మార్గాల్లోనే వాహనాలను అనుమతిస్తారు. ఎక్కడా ట్రాఫిక్ జామ్ కాకుండా చర్యలు తీసుకుంటున్నారు.

**అందుబాటులోకి క్యూఆర్ కోడ్ పార్కింగ్ సిస్టమ్**

ఈ ఏడాది సందర్శకుల సౌకర్యం కోసం 'క్యూఆర్ కోడ్ ఆధారిత పార్కింగ్ వ్యవస్థ'ను ట్రాఫిక్ పోలీసులు పెట్టనున్నారు. రక్షణ మంత్రిత్వ శాఖ జారీ చేసే పాసులపై ఒక క్యూఆర్ కోడ్ ఉంటుంది. వాహనదారులు తమ మొబైల్ ద్వారా ఆ కోడ్?ను స్కాన్ చేయాలి. వెంటనే గూగుల్ మ్యాప్స్ ఓపెన్ అవుతుంది. అది నేరుగా వారికి కేటాయించిన పార్కింగ్ ప్రదేశానికి దారి చూపిస్తుంది. దీనివల్ల పార్కింగ్ ఎక్కడో తెలియక ఇబ్బంది పడే అవసరం ఉండదని అధికారులు తెలిపారు.

**76 వేల మందికి ఆహ్వానాలు**

ఈ ఏడాది పరేడ్?కు భారీ ఎత్తున అతిథులు హాజరుకానున్నారు. వీఐపీలతో కలిపి సుమారు 75 నుంచి 76 వేల ఆహ్వాన పత్రాలు పంపారు. ఇంత భారీ జనసందోహాన్ని నియంత్రించడానికి భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. భద్రత, ట్రాఫిక్ నిర్వహణ కోసం సుమారు 4,000 నుండి 5,000 మంది పోలీసులను మోహరించారు. ట్రాఫిక్ నియంత్రణతో పాటు భద్రతపై కూడా దృష్టి పెట్టాలని సిబ్బందిని ఆదేశించారు. అత్యవసర వాహనాల కోసం ప్రత్యేక దారులు ఏర్పాటు చేశారు.

**బీటింగ్ రిట్రీట్‌కు కూడా ప్రత్యేక ప్లాన్**

గణతంత్ర వేడుకల ముగింపు సందర్భంగా జరిగే 'బీటింగ్ రిట్రీట్'కు కూడా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. దీనికి కూడా క్యూఆర్ కోడ్ పార్కింగ్ సౌకర్యం ఉంటుంది. ప్రజలు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని అదనపు సీపీ దినేష్ కుమార్ గుప్తా విజ్ఞప్తి చేశారు. పోలీసులు జారీ చేసిన అడ్వైజరీని పూర్తిగా చదవాలని కోరారు. దానికి అనుగుణంగానే తమ ప్రయాణాన్ని ప్లాన్ చేసుకోవాలన్నారు. అప్పుడే వేడుకలు ప్రశాంతంగా జరుగుతాయని తెలిపారు. అధికారులకు సహకరించి, క్యూఆర్ కోడ్ పార్కింగ్ సేవలను వినియోగించుకోవాలని కోరారు. ముందుగా ప్లాన్ చేసుకుంటే ఎలాంటి ఇబ్బందులు ఉండవని స్పష్టం చేశారు.

## ఉగ్రవాద పోరాటంలో

పర్యాటకం, కృత్రిమ మేధస్సు కోసం ఉద్దేశించిన డ్యూయల్ ఇయర్?కు సంబంధించిన లోగో భారత్, స్పెయిన్ ఉమ్మడి దార్శనికతను ప్రతిబింబిస్తుంది. " అని అల్బరేస్ వెల్లడించారు.ప్రపంచంలో పెను మార్పులు చోటు చేసుకుంటున్న తరుణంలో భారత్ వంటి విశ్వసనీయ దేశంతో స్పెయిన్ సంబంధాలను పెంపొందించుకోవడం చాలా అవసరమని అల్బరేస్ అభిప్రాయపడ్డారు. "ప్రపంచంలో క్లిష్టమైన పరిస్థితులు ఉన్న ఈ సమయంలో అంతర్జాతీయ చట్టాన్ని విశ్వసించే, ఐక్యరాజ్యసమితి చార్టర్ సూత్రాలను సమర్థించే భారత్ వంటి విశ్వసనీయ దేశంతో సంబంధాలను పెంపొందించుకోవడం స్పెయిన్?కు చాలా ముఖ్యం. ఈయూ-భారత్ మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం కుదరితే ఒక సానుకూల సంకేతం అవుతుంది. స్పెయిన్, భారత్ ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న రెండు ఆర్థిక వ్యవస్థలు. " అని అల్బరేస్ స్పష్టం చేశారు.

# సాయిస్ఫూర్తి విద్యార్థులకు ఉద్యోగాలు



**టీ మీడియా ,జనవరి 21, సత్తుపల్లి:**మండల పరిధిలోని బి గంగారం గ్రామం సాయిస్ఫూర్తి ఆటానమస్ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు ప్రతిభను మరోసారి నిరూపించారు. టాటా గ్రూప్?కు చెందిన ప్రముఖ సంస్థ టాటా ఎలక్ట్రానిక్స్ నిర్వహించిన రిక్రూట్మెంట్ డ్రైవ్?లో కళాశాలకు చెందిన 53 మంది విద్యార్థినీ, విద్యార్థులు ప్రొడక్షన్ ట్రైనీ ఇంజనీర్ ఉద్యోగాలకు ఎంపికయ్యారు.ఎంపికైన వారిలో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ నుంచి 12 మంది, కంప్యూటర్ సైన్స్ ఒ మెషిన్ లెర్నింగ్ నుంచి 11 మంది, ఏఐ ఒ ఎంఎల్, ఏఐ ఒ డీఎస్ విభాగాల నుంచి 18 మంది, ఈసీఈ నుంచి 4 మంది, ఈఈఈ నుంచి 8 మంది ఉన్నట్లు కళాశాల ట్రైనింగ్ అండ్ ప్లేస్?మెంట్ ఆఫీసర్ డాక్టర్ వి. కృష్ణారెడ్డి తెలిపారు. టాటా ఎలక్ట్రానిక్స్ జాతీయ స్థాయిలో నిర్వహించిన ఈ ఎంపిక ప్రక్రియకు కళాశాల నుంచి 92 మంది విద్యార్థులు హాజరుకాగా, రాత పరీక్ష, టెక్నికల్, హెచ్?ఆర్ మరియు మౌఖిక ఇంటర్వ్యూల ద్వారా తుది ఎంపిక జరిగినట్లు కంపెనీ ప్రతినిధులు వెల్లడించారు.కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ దాసరి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ, జాతీయ స్థాయి ఎంపికల్లో తమ విద్యార్థులు నిలకడగా విజయాలు సాధించడం గర్వకారణమన్నారు. విద్యార్థుల సాంకేతిక నైపుణ్యాలు, వినూత్న ఆలోచనలే ఈ విజయానికి కారణమని తెలిపారు. ఎంపికైన విద్యార్థులు చివరి సంవత్సరం పూర్తి చేసిన వెంటనే విధుల్లో చేరనున్నట్లు, చెన్నై, హైదరాబాద్ కేంద్రాల్లో ఉద్యోగాలు లభించనున్నట్లు తెలిపారు. వీరికి సంవత్సరానికి రూ.2.4 లక్షల వేతనం చెల్లించనున్నట్లు పేర్కొన్నారు.ఈ సందర్భంగా కళాశాల చైర్మన్, ప్రముఖ పారిశ్రామికవేత్త, హెటిరో ఫార్మాస్యూటికల్స్ అధినేత, రాజ్యసభ సభ్యులు డాక్టర్ బండి పార్థసారథిరెడ్డి, విపాసన ఎడ్యుకేషనల్ ట్రస్టీ బండి అన్విద వర్చువల్?గా విద్యార్థులను అభినందించారు.కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వూటుకూరి శేషారత్నకుమారి మాట్లాడుతూ, పరిశ్రమలతో అవగాహన ఒప్పందాల ద్వారా విద్యార్థులకు ఇంటర్న్?షిప్?లు, ప్రాజెక్టులు, ఇండస్ట్రియల్ టూర్లు అందిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో అన్ని ఇంజనీరింగ్ విభాగాధిపతులు, ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ అధికారులు, అధ్యాపకులు పాల్గొని ఎంపికైన విద్యార్థులను అభినందించారు.